3. దిక్కెవ్వరు లేకుండెడి దీనుల – తక్కువ లన్నిటిఁ దీర్చుటకై = నిక్కపు రక్షణ – నిద్దరలో నలు – ప్రక్కలలోఁ బ్రక – టించుట కొఱకై ॥సంతోషముతో॥

4. ఇయ్యండీ మీ కీయం బడు నని – యియ్యంగల ప్రభు యే సనెను = ఇయ్యది మరువక – మదిని నుంచుకొని – యియ్యవలెను మన – యీవుల నిఁకను ॥సంతోషముతో॥

5. భక్తిగలిగి ప్రభు పని కిచ్చుట బహు – యుక్త మటంచు ను –దారతతో = శక్తికొలఁది మన భుక్తి నుండి యా – సక్తితో నిరతము – నియ్య వలెను ॥సంతోషముతో॥

– మోచర్ల రాఘవయ్య

## 576 *We give Thee but Thine own*

1. మేమిచ్చు కానుకల్
నీవే మాకిచ్చితి
మా యాస్తియంత ప్రభువా
నీ దానమే గదా.

2. నీ వుచితంబుగా
మా కిచ్చువాడవు
అన్యుల కుచితంబుగా
మేమిచ్చుచుందుము.

3. సర్వత్ర బీదలు
అన్నంబునొందరు
కన్నీళ్లు రాల్చు ప్రజలు
అనేకులుందురు.

4. ఈలాటివారికి
సహాయమిచ్చుట
దూతలు చేయు సేవకు
సమానమగును.

5. పోషించి బీదలన్
రక్షించి పాపులన్
అందరిన్ సంరక్షించుట
శ్రీ యేసు కార్యమే.

6. నా బీదవారికి
నీవిచ్చు దానము
నా కిత్తువను వాక్యము
శ్రీ యేసు చెప్పెను.

– విలియం వాల్షా హౌ



# కృతజ్ఞతార్పణల పండుగ

## 577 ఉత్సవ కీర్తన

రా –జంఝూటి తా – ఏక

పరమ తండ్రి నిన్ను మే మీ – పరస కాలము = స్వరము లెత్తి యింపుగాను – స్మరణఁ జేతుము ॥పరమ॥

1. నిరుపమాన దేవ నిన్ను – నిరత ప్రేమతో = హరువుగా నుతింతు మేము – హర్ష రవముతోఁ ॥బరమ॥

2. అవని సంభ్రమములలోన – నవఘళించము = అవసరముగ నీదు పలుకు నవధరింతుము ॥పరమ॥

3. వేయి నాళ్లు లోకమునను – వెలయుకంటెను = శ్రేయ మొక్కనాఁడు నిన్ను – సేవ జేయుట ॥పరమ॥

4. ఉచితమైన నీ గృహమున – నచల భక్తితో = రుచిరమైన నీదు ప్రేమ రుచినిజూతుము ॥పరమ॥

5. మనసునందు సత్యబోధ – మనస్కరించుచు = మనెడు తరిని విడము నీదు – ఉనికిపట్టును ॥పరమ॥

6. గొరియ పిల్ల యొక్క ప్రేమ –గూర్చి భక్తితోఁ = గొరత లేక చేతు మెపుడు – గొనబు గానము ॥పరమ॥

7. శాంతజలము నొద్ద మమ్ము – శాంతి పరచుము = సంతతమును నీవు మమ్ము – సంతరించుము ॥పరమ॥

8. దినము లన్ని మేము నిన్ను –దీన మనసుతో = వనరు మాని సంతసమున – వినతి చేతుము ॥పరమ॥

–యెషయా వీరమార్టిన్